

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసేలా సీఎం ఆదేశించారు
- గంజాయి, మద్యం మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు
- ముచ్చుమర్రి, విజయనగరం బాధిత కుటుంబాలకు పరిహారం
- హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

4



## జీపీఎస్ గెజిట్ తాత్కాలిక నిలిపివేతకు సీఎం ఆదేశం

అమరావతి: గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్(జీపీఎస్) జీవో, గెజిట్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తాజాగా జీపీఎస్ గెజిట్ జారీ కావడంపై ఆయన ఆరా తీశారు. ఇప్పుడెందుకు విడుదల చేశారో విచారించాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను చంద్రబాబు ఆదేశించారు.

## కువైట్‌లో తెలుగు కార్మికుడిని కాపాడిన ఇండియన్ ఎంబసీ



- త్వరలోనే రాష్ట్రానికి తీసుకొస్తామన్న లోకేష్


3

### గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో...

# సహజవనరులు సర్వం దోచేశారు

## పంచభూతాలను సైతం మింగేశారన్న సీఎం చంద్రబాబు

- వైసీపీ ప్రభుత్వ సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ టెర్రరిజంతో భూములు, గనులు, ఎర్రచందనం మింగేశారు
- ఇప్పటి వరకు తేలిన లెక్కల ప్రకారమే రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలు కబ్జా
- భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారు
- గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే నిలిపేస్తున్నాం
- ఫారెస్ట్ సిబ్బందిని, నిఘాను తగ్గించి ఎర్రచందనం కొల్లగొట్టారు
- యజమానులను బెదిరించి క్వారీలను లాక్కున్నారు
- అడ్డులేని దోపిడీ కోసమే మైనింగ్‌శాఖ మంత్రికే అటవీశాఖ కేటాయింపు




- సహజ వనరులు.. ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న ఏ ఒక్కరినీ వదలం
- బాధితులు ధైర్యంగా వచ్చి గత ప్రభుత్వ భూదోపిడీ, ఆగడాలపై ఫిర్యాదు చేయాలి
- విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం
- నాటి ప్రభుత్వ భూదోపిడీ, అక్రమాలు, కబ్జాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్

- వివరాలు 2,3 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



అధికారిణితో తనకు సంబంధం అంటగట్టిన మీడియాను వదిలిపెట్టబోనని వైసీపీ నాయకుడు విజయసాయి రెడ్డి భీషణ ప్రతిజ్ఞ చేశారు. తన సచ్ఛీలత ప్రజలకు తెలుసునని. కాకపోతే తన సొంతపార్టీ వాళ్లు సైతం తనపై ఉద్దేశపూర్వక దాడి చేయడం దారుణమన్నారు. తనను టార్గెట్ చేసిన ఎవ్వరినీ వదిలేది లేదని హెచ్చరించారు.

రాష్ట్రమంత గుప్పుమంది
రాసలీల రెడ్డి కథ..
నిజనిజాలేంటన్నది
పెరుమాళ్లకు ఎరుకే కదా!!

పత్రిత్తును నేనంటూ
ప్రెస్సుమీటు పెట్టడాన్ని..
నమ్మగలద రాష్ట్రజనం...
విజయసాయి అబద్ధాన్ని!

ఏడుపదుల దగ్గరలో
ఏందయ్యా యవ్వారం!
నిప్పులేక పొగరాదని..
తెలియనిదా నీకుమాత్రం!!

కక్కుర్తిగా కాలుజారి
చేసినావు పెద్ద తప్పు..!
ప్రెస్సుపైన నోరుజారి
పేట్రేగితే పెన్ను ముప్పు!!

-మహాదేవ

## గత ప్రభుత్వంలో

# పోలవరం విధ్వంసం

- ఐదేళ్లలో నీటిపారుదల శాఖ 20 ఏళ్లు వెనక్కి.
- సాగు, తాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- 2019లో టీడీపీ ప్రభుత్వం మారడమే ప్రాజెక్టుకు శాపం
- పోలవరంపై వరుస సమీక్షలు చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
- నీటిపారుదల రంగానికి కె.ఎల్.రావు సేవలు అనితర సాధ్యం
- కూటమి వచ్చాక ఆయన జయంతి వేడుకలు ఆనందంగా ఉంది
- ఇకపై ఏటా కె.ఎల్.రావు, కాటన్, మోక్షగుండం, శ్రీరామకృష్ణయ్య జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం
- జలవనరుల మంత్రి నిమ్మల



4 లో

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధానికి చెబుతా

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



- వివరాలు 7 లో..

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

వైద్యులకు మంత్రి డోలా ఆదేశం



- కలుషిత ఆహార బాధితులకు ఆసుపత్రిలో పరామర్శ
- ఘటనపై జిల్లా జేసీతో విచారణ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- రాష్ట్రంలో ఎక్కడా ఇటువంటి ఘటనలు పునరావృతం కానీయం

5 లో

## జౌళి పరిశ్రమలకు బకాయిల విడుదలకు చర్యలు



- సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతా
- ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషిచేస్తా
- రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ భ్రష్టుపట్టించారు
- పరిశ్రమల ప్రతినిధులతో చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత

4

## అన్నే రామకృష్ణకు టీడీపీ నేతల ఘన నివాళి

- వివరాలు 8 లో..

చైతన్యరథం

## గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో...

# సహజవనరులు సర్వం దోచేశారు

### పంచభూతాలను సైతం మింగేసారన్న సీఎం చంద్రబాబు

- వైసీపీ ప్రభుత్వ సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ టెర్రరిజంతో భూములు, గనులు, ఎర్రచందనం మింగేశారు
- ఇప్పటి వరకు తేలిన లెక్కల ప్రకారమే రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలు కబ్జా
- భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారు
- గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే నిలిపేస్తున్నాం
- ఫారెస్ట్ సిబ్బందిని, నిఘాను తగ్గించి ఎర్రచందనం కొల్లగొట్టారు
- యజమానులను బెదిరించి క్వారీలను లాక్కున్నారు
- అడ్డులేని దోపిడీ కోసమే మైనింగ్ శాఖ మంత్రికే అటవీ శాఖ కేటాయింపు
- సహజ వనరులు.. ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న ఏ ఒక్కరినీ వదలం
- బాధితులు ధైర్యంగా వచ్చి గత ప్రభుత్వ భూదోపిడీ, ఆగడాలపై ఫిర్యాదు చేయాలి
- విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం
- నాటి ప్రభుత్వ భూదోపిడీ, అక్రమాలు, కబ్జాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని రకాల సహజ వనరులను గత వైసీపీ ప్రభుత్వం సర్వం దోచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఆర్థిక ఉగ్రవాద చర్యలతో ఇష్టానుసారంగా భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదనంతా దోచేశారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలి పెట్టబోమని హెచ్చరించారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం గత ప్రభుత్వ సహజ వనరుల దోపిడీపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... గత ప్రభుత్వం పంచ భూతాలను సైతం మింగేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూకుంభకోణం జరిగింది. ఖనిజ సంపద, అడవులను ఇష్టానుసారంగా ధ్వంసం చేశారు. మాకు అందిన రికార్డుల్లోని లెక్కల కంటే ఎక్కువగానే దోపిడీ జరిగింది. ఆర్థిక ఉగ్రవాదులందరూ వినూత్నంగా దోపిడీ పంథాను ఎన్నుకున్నారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరు, తిరుపతిలో జరిగిన సహజవనరుల దోపిడీ ఒక కేస్ స్టడీ. ఇళ్ల స్థలాల పేరుతో ఇష్టానుసారంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఇళ్ల స్థలాల కోసం ముందుగానే భూములు గుర్తించి వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, తరువాత వాటికి రెండింతలు ధర నిర్ణయించుకుని ప్రభుత్వానికి విక్రయించారు. 26జిల్లాల్లో వైసీపీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించు కుని ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యానికి గంతలు కట్టారు. అసైన్డ్ భూములను ఇష్టా రీతిన అనర్హులకు కేటాయించుకున్నారు. భూ సర్వే పేరు తో భూముల సరిహద్దులను మార్చారు. వైసీపీ భూ దోపిడీకి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం పరాకాష్ట.. వారసత్వంగా వస్తున్న భూముల మీద హక్కులు లేకుం డా చేయడానికే ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

### విశాఖపట్నంలో కబ్జాలు... భూ దందాలు

విశాఖలో రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన భూమిని అక్రమంగా రెసిడెన్షియల్ క్లాసిఫికేషన్ చేసి వాటా కొట్టేయాలని చూశారు. ప్రస్తుతం ఆ వివాదం సుప్రీంకోర్టులో ఉంది. విశాఖలో రామానాయుడు స్టూడియోకు నేనే గతంలో భూమలు ఇచ్చాను. హైదరాబాద్ తర్వాత విశాఖ షూటింగ్‌లకు అనుకూలంగా ఉంటుందని కేటాయించాం. 12.51ఎకరాల హయగ్రీవ భూముల్ని ఓల్డేజ్ హోంకు ఇస్తే దాన్ని విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కొట్టేయాలని చూశారు. శారదాపీఠానికి ఎకరాల రూ.లక్షకే 15ఎకరాలు ఇచ్చేశారు. షాఫీ హియరింగ్ క్యారీకి ఒక్కో ఎకరా రూ.15 కోట్లు విలువ చేసే భూమిని ఉచితంగా ఇచ్చారు. ప్రభుత్వ భూములను సొంత సొమ్ములా దానంగా ఇచ్చారు. దసపల్లా భూముల్లో కూడా అక్రమంగా అపార్ట్‌మెంట్లు నిర్మించారు. మాజీ ఎంపీ ఎంవీవీకి చెందిన ఎన్.కే హౌసింగ్ కంపెనీ వివాదాస్పద 10.57 ఎకరాలు డెవలప్‌మెంట్‌కు తీసుకుని అందులో కేవలం 0.96 శాతం వాటా మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చింది. ఎంవీవీ బిల్డర్స్‌కు రూ.65 కోట్ల విలువ చేసే టీడీఆర్ బాండ్లను జారీ చేసి కుంభకోణానికి పాల్పడ్డారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

### ఒంగోలు, తిరుపతిలో కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం

ఒంగోలులో రూ.101 కోట్లు విలువ చేసే ఆస్తులను కొట్టేశారు. ప్రభుత్వ, ఖాళీ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేశారు. ఈ దందాలో 77మంది నిందితులు తేలారు. భూముల్లో వైసీపీ జెండా పెట్టేసి కాజేశారు. తిరుపతిలో మరో విచిత్రమైన పరిస్థితి ఉంది. ఆఖరికి మఠం భూములను కూడా దోచేశారు. తిరుచానారులో 4.5ఎకరాలు,మంగళంలో 27.14ఎకరాలు, దామినీడులో 3.32 ఎకరాలు, చిగురు వాడలో 1.33 ఎకరాలు, సూరప్పకసంలో 12.69ఎకరాలు, కోటమంగళంలో 15.28ఎకరాలు, దుర్గసముద్రంలో 7.98 ఎకరాల చొప్పున ఇలా... కాలువ, ప్రభుత్వ భూములు కొట్టేశారు. కాలువ పోరంబోకు, కుంట పోరంబోకు, ల్యాండ్ సీలింగ్ భూములను కూడా వదలకుండా దోచేశారు. చిత్తూరు జిల్లాలో 982ఎకరాలు కొట్టేశారు. 22 ఏ జాబితా నుండి తొలగించి మరీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాల అసైన్డ్ భూములకు ఎసరు

ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 10వేల ఎకరాలుబలవంతంగా లాక్కున్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటూ చెప్పిన పెద్ద మనుషులు.. పేదల భూములు కొట్టి వారి పొట్టగొట్టారు. అసైన్డ్ భూమి ఒకసారి కేటాయించాక వారినుండి తిరిగి తీసుకోవాలంటే పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ బలవంతంగా లాక్కున్నారు. ఆవ భూముల్లో కూడా దోపిడీ జరిగింది. అవి ఇంటి స్థలాలకు పనికిరావని తెలిసినా కేటాయించారు. లెవలింగ్ పేరుతోనూ దోచుకున్నారు. ఇళ్ల స్థలాల కోసం గుడివాడలో 256ఎకరాలను రూ.185కోట్లకు కొనుగోలు చేశారు. కేసరపల్లిలో 73ఎకరాలను రూ.51 కోట్లకు కొనుగోలు చేశారు. ఉన్న మార్కెట్ రేటు కంటే 5 రెట్లు ఎక్కువ ఇచ్చారు. తుపాన్ల సమయంలో తీర ప్రాంతాలకు రక్షణ కవచంలా ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేయాలని చూశారు. వైసీపీ కార్యాలయాలకు భూములు కేటాయించడం కోసం జీవో నెంబర్ 340 తీసుకొచ్చారు. దీని ద్వారా అన్ని జిల్లాల్లో 2 ఎకరాల చొప్పున 33 ఏళ్లకు లీజుకు ఇచ్చుకున్నారు. రాష్ట్రం మొత్తంగా రూ.300 కోట్ల విలువ చేసే 40.78 ఎకరాల భూమిని వైసీపీ పార్టీ కార్యాలయాలకు అప్పనంగా కేటాయించుకున్నారు. కనీసం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. తాడేపల్లిలో ఇరిగేషన్ భూమిలో అనుమతి లేకుండా భవనం నిర్మించారు. అక్రమంగా పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నారని ఎవరైనా అడిగితే బెదిరిస్తారు...రౌడీయిజం చేస్తారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అనర్హులకు అప్పనంగా 8,086 ఎకరాలు

రాష్ట్రంలో పేదలకు చెందాల్సిన 8,086 ఎకరాల భూమిని అనర్హులకు అప్పనంగా రాయించేసుకున్నారు. కడప జిల్లాలో 3,357 మందికి 5796 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 856 మందికి 1,145 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 3,471 మందికి 5,554 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 84 మందికి 103.15 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 318 మందికి 483 ఎకరాలు..ఇలా మొత్తంగా 8,086 ఎకరాలను కేటాయించుకున్నారు. దీని విలువ రూ.1300 కోట్లు ఉంటుంది. అసైన్డ్ ల్యాండ్ అంటేనే పేదలకు రక్షణగా ఉంటుంది... ఒకరు రాసుకున్నా... రాయించుకున్నా చెల్లదు. కానీ పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు తక్కువ ధరకు కొనుగోలు చేశారు.

అధికారులను బెదిరించి ఫ్రీ హోల్డ్ చేశారు. ఇలాంటి భూములకు పట్టాలు వేసుకున్న వారు జైలుకు వెళతారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇదుపులపాయలో జరిగిన 600ఎకరాల భూ దోపిడీపై నాడు సర్వేలు తీయించాం... దాన్ని అసెంబ్లీలో పెట్టాక నాకు తెలియదు.. మా నాన్న సమయంలో తెలియక జరిగింది.. ప్రభుత్వానికి అప్పగిస్తున్నాం అని నాడు అసెంబ్లీలో వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. చెప్పారు.




### రూ.653 కోట్లు తగలేశారు

శాశ్వత భూ రక్ష చట్టం అని పెట్టి దానిపైన ప్రభుత్వ రాజముద్ర లేకుండా జగన్ ఫోటో వేసుకున్నారు. ఇదంతా ఆ మనిషి అహంభావం... ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అనుకున్నారు. రూ.13కోట్లు ఖర్చు పెట్టి పట్టాదారు పుస్తకాలపై ఫోటోలు వేసుకున్నారు. ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేశారు. వైఎస్ఆర్ భూరక్ష పేరుతో సర్వే చేసి రాళ్లపైన బొమ్మలు వేసుకున్నాడు. ఎవరన్నా చనిపోయిన తర్వాత బొమ్మలు వేసుకుంటారు.. ఈయన బతికుండానే బొమ్మలు వేసుకున్నాడని చాలామంది అన్నారు. ఆ గ్రానైట్ రాళ్ల కొనుగోలుకు రూ.640కోట్లు ఖర్చు పెట్టారు. ఇది పిచ్చా.. మదమా... అహంకారమా? ప్రజాధనానికి రక్షణగా ఉండాలి కానీ... తగలబెట్టకూడదని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

### భూములు బాధితులకు అప్పగిస్తాం

అధికారంలో దిగిపోయే నాటికి పెద్ద స్కెచ్ వేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి నీతి ఆయోగ్ ఆదేశాలతో తెచ్చామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇలాంటి చట్టం లేదు. ప్రైవేట్ వ్యక్తులను కూడా టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చని చట్టంలో పెట్టారు. అందుకే ఈ చట్టాన్ని రద్దుచేశాం. ఇప్పటి వరకు లేవనెత్తిన వాటి ప్రకారం విశాఖలో రూ.4,469 కోట్లు, ప్రకాశంలో రూ.101 కోట్లు, తిరుపతిలో రూ.270 కోట్లు, ఇళ్ల స్థలాల్లో రూ.2,850 కోట్లు, వైసీపీ కార్యాలయానికి ఇచ్చిన వాటిల్లో రూ.300కోట్లు, అనర్హులకు అప్పగించిన వాటిలో రూ.1300కోట్లు, అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రెష్ హోల్డ్ తో రూ.14,831కోట్లు, ఫ్రీ హోల్డ్ చేసి అక్రమంగా పొందినవి రూ.6,189 కోట్లు, అక్రమంగా శత్రుగళ్ల పట్టా భూములుగా మార్చిన దాంట్లో రూ.1002 కోట్లు, ఇనామ్ భూములను సర్వీస్ భూములుగా మార్చి రూ.4,165 కోట్లు దోచుకున్నారు. ఈ దోపిడీ మొత్తం విలువ రూ.35,576 కోట్లుగా ఉంటుంది. బలవంతంగా లాక్కున్నా, ల్యాండ్ టైటిలింగ్ ద్వారా తీసుకున్నా, పేర్లు మార్చి తీసుకున్నా ఎవరైనా వచ్చి ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి బాధితులకు తిరిగి ఇచ్చేస్తాం. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం...

- (మిగతా వివరాలు 3 లో)

### గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో...

# సహజవనరులు సర్వం దోచేశారు



(2వ పేజీ తరువాయి)

మళ్లీ చేయాలంటే భయపడేలా చేస్తాం. గుంటూరులో రంగనాయకమ్మ ఆస్తులను కొట్టేశారు. అవసరమైతే పది రూపాయలు ఖర్చు పెట్టినా సరే గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## గుజరాత్ తరహాలో రాష్ట్రంలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్

ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ చట్టం తీసుకొస్తాం... ఇప్పటికే ఇది 2020 నుంచి గుజరాత్‌లో అమల్లో ఉంది. ఈ యాక్ట్ ప్రకారం ఎవరైనా భూమిని కబ్జా చేస్తే ఆ భూమి వారిదని కబ్జాదారులే నిరూపించుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని భూగర్భ ఖనిజ సంపదనంతా దోచేశారు. ఇసుక అక్రమాల్లో రూ.7వేల కోట్లు దోచేశారు. సీనరేజ్‌లో రూ.వెయ్యి కోట్లు దోచేశారు. మైనింగ్ క్వారీ లీజు దారులను బెదిరించి, కోట్లలో జరిమానాలు వేసి లాక్కున్నారు. బెదిరింపులకు భయపడకపోతే ఇష్టానుసారంగా జరిమానాలు వేశారు. వీటిని భరించలేక పలువురు యజమానులు క్వారీలను వదిలిపెట్టి పోయారు. అటవీ భూముల్లో కూడా మైనింగ్‌కు పాల్పడ్డారు. సుమారు రాష్ట్రంలో రూ.19 వేల కోట్ల విలువైన సహజ వనరులను దోచేశారని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ఇసుక దోపిడీకి అదుపే లేదు

ఐదేళ్ల పాటు ఇసుక తవ్వకాల్లో డాక్యుమెంట్లు లేకుండా చేశారు. కీ రెగ్యులేషన్‌ను అతిక్రమించారు. మినరల్ రెవెన్యూలో రూ.9,750 కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చింది. 2014-19 మధ్య ఉచితంగా ఇసుక అందించాం. నిర్మాణ రంగం బాగా నడిచింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక పాలసీ వల్ల ఇసుక ధరలువిపరీతంగా పెరిగాయి. 130మంది కార్మికులు పనుల్లేక చనిపోయారు. ఇసుక తవ్వకాల కోసం జేపీ వెంచర్స్‌ను తెచ్చారు. వైసీపీ వాళ్లు కూడా ఇష్టానుసారంగా ఎక్కడికక్కడ తవ్వేశారు. జీఎస్టీ చెల్లించలేదు. బయటి వ్యక్తులను తెచ్చి ఎన్ని అవకతవకలు చేయాలో అన్నింటినీ చేశారు. ఇసుక తవ్వకాల కోసం నదుల్లో రోడ్లు వేసి ర్యాంపులు కట్టారు. తవ్వకాలు ఆపాలని ఎన్జీటీ చెప్పినా వినలేదు. దండా నాగేంద్ర అనే వ్యక్తి ఇసుక తవ్వకాలపై కోర్టుకు వెళ్లినందుకు అతడిపై అట్రాసిటీ కేసు పెట్టారు. నేను కూడా క్షేత్రస్థాయిలో ఎన్నో ఇసుక గుట్టలను చూపించాను. ఇసుకలో టీడీపీ హయాంలో మొదట రూ.966 కోట్ల ఆదాయం నుండి రూ.2463 కోట్లకు పెరిగింది. కానీ వైసీపీ హయాంలో రూ.2072కోట్ల నుండి రూ.3425కోట్ల వద్దే ఆగిపోయింది. టీడీపీ హయాంలో ఆదాయం నిలకడగా పెరుగుతూ వచ్చింది. టీడీపీ హయాంలో గ్రోత్‌రేట్ 150 శాతం ఉంటే..వైసీపీ హయాంలో 40శాతం మాత్రమే ఉంది. సీనరేజ్ 24శాతం పెరిగితే వైసీపీ హయాంలో 7 శాతం మాత్రమే పెరిగింది. ఇదంతా అవినీతి, దోపిడీ చేయడం వల్లే. అటవీ, మైనింగ్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు ఒక వ్యక్తికే ఇచ్చారు.రాష్ట్రంలో గత ఐదేళ్ల పాటు జరిగిన ఇసుక తవ్వకాలపై ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది. ఐదేళ్లు ఇష్టానుసారంగా దోచేశారు. ఇసుక అక్రమ తవ్వకాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. పాత డాక్యుమెంట్లు పెట్టి ఇసుక తవ్వకాలు జరగలేదని సుప్రీంకోర్టుకు సైతం తప్పుడు నివేదికలు సమర్పించారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

## లీజు దారులను బెదిరించి అక్రమాలు

నెల్లూరు జిల్లాలో సిలికా శాండ్ దోచేశారు. లీజ్ ఓనర్లను బెదిరించి వైసీపీ నేతలు చెప్పిన రేటుకే... వారికే అమ్మేలా చేసుకున్నారు. శ్రీకాకుళంలో గ్రానైట్ క్వారీలపై రూ.215కోట్లు జరిమానాలు వేశారు. క్వార్ట్జ్, లేటరైట్‌ను దోచేశారు. వైసీపీ నేతల సొంత సిమెంట్ ఫ్యాక్టరీలకే లేటరైట్ సరఫరా చేసుకున్నారు. ప్రకాశం జిల్లా లో 155క్వారీలపై దాడులు చేశారు...వారిలో కొంతమంది దారికి రాగా 23మందిపై రూ.614 కోట్లు జరిమానా వేశారు. చిత్తూరు జిల్లాలో రూ.248 కోట్లు ఫైన్లు వేశారు. పెద్దిరెడ్డికి,వారి మనుషులకు, కావాల్సిన వారికి ఇష్టానుసారంగా లీజుకు అప్పగించారు. కుప్పంలో కూడా గ్రానైట్ దోచేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి కూడా అవస్థలు పడ్డాం. ద్రవిడ యూనివర్సిటీలో కూడా అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారు. అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా పోరాడిన మా నేతలపై కేసులు పెట్టారు. ఈ సంపదంతా ప్రజలది... దీన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. మెటల్ క్వారీలు కూడా బలవంతంగా లాక్కున్నారు. ఇకపై ఎవరి క్వారీలు వారే నిర్వహించుకోండి.. మా ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పోలవరం కుడి కాలువను తవ్వి రూ.800 కోట్ల విలువ చేసే మట్టి తరలింపు

పోలవరం కుడి కాల్వను తవ్వేసి రూ.800 కోట్ల విలువ చేసే మట్టిని తరలించారు. గట్లు తవ్వేస్తే వరదలొస్తే కాల్వలు ఎలా తట్టుకోగలుగుతాయి? రాజధాని అమరావతిలో రోడ్లను తవ్వుకుపోయారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డులేకుండా చూసుకునేందుకు అడవుల్లో విధుల్లో ఉన్న బలగాలను కూడా తగ్గించేశారు. మా హయాంలో 6 వేల మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించాం..కానీ వైసీపీ 836 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని మాత్రమే విక్రయించింది. దీన్నిబట్టే ఏ విధంగా దోచుకున్నారో తెలుస్తోంది. స్మగ్లింగ్ చేసిన ఎర్రచందనాన్ని చైనా, ఇతర దేశాలకు పంపించారు. స్మగ్లింగ్‌తో వచ్చిన ఆదాయంతో రాజకీయాల్లోకి వచ్చారు. స్మగ్లర్‌ను తెచ్చి చిత్తూరు ఎమ్మెల్యేగా పోటీ చేయించారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.441 కోట్ల ఆదాయం మాత్రమే ఎర్రచందనాన్ని విక్రయించడం వల్ల వచ్చింది...మా హయాంలో రూ.1623 కోట్ల ఆదాయం వచ్చింది. స్మగ్లింగ్ సమాజానికే చాలా ప్రమాదం. పుంగనూరు, చిత్తూరు, పల్నాడు ప్రాంతాల్లో అడవులను పెద్ద ఎత్తున ధ్వంసం చేశారు. కర్నూలు జిల్లాలో బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వల కొండను కూడా తవ్వేశారు.

విశాఖలో రుషికొండను తవ్వేసి ప్యాలెస్ కట్టారు. ఇది ఎందుకు కట్టారు అంటే పీఎం వచ్చినప్పుడు ఉండటానికి అని కబుర్లు చెప్పారు. 500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టారు. దాన్ని ఏం చేయాలో నాకు కూడా అర్థం కావడం లేదు. ప్రజలకు సేవకులుగానే ఉండాలి తప్ప... రాజులుగా ఉండకూడదు. స్వేచ్ఛగా ఎవరి వ్యాపారం వారు చేసుకునే వాతావరణం కల్పిస్తాం. ప్రజాస్వామ్యంలో గతపాలకుల తరహా నేతల అవసరం లేదు. దోపిడీ జరుగుతోందని చెప్పిన ప్రజలపై దాడులు చేశారు... వార్తలు రాసిన మీడియాను బెదిరించారు. దొంగలకు తాళాలు ఇచ్చి దోచుకునేలా చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## వైసీపీ భూ కబ్జాలపై టోల్ ఫ్రీ నంబర్

వైసీపీ నేతల భూ కబ్జాలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తాం. మా దృష్టికి తీసుకొచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి భూములను బాధితులకు తిరిగి అప్పగిస్తాం. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను. ఆదాయం వచ్చే శాఖల్లో బయట నుండి తీసుకొచ్చిన వారిని పెట్టుకున్నారు. పేదలకు ఉచితంగా ఇంటి జాగా ఇస్తున్నామని చెప్పి పేదల పేరుతో భూములు కొట్టేశారు. ఆకాశమే హద్దుగా వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. రేషన్ బియ్యంలో కూడా లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే పౌరసరఫరాల శాఖ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ పదవుల్లో ఉండి దోచుకున్నారు. భూముల రీ సర్వే జరిగిన చోట అవకతవకలు జరిగి ఉంటే సరిచేస్తాం. గతంలో హద్దులకు సంబంధించిన సమస్య ఉంటే వారి ముందే సమస్యలు పరిష్కరించాం. కానీ గత ప్రభుత్వం కేవలం హద్దు రాళ్లపై బొమ్మలు వేసుకోవడానికి మాత్రమే భూ సర్వే తెచ్చింది. ఈ భూ సర్వేను నిలిపేస్తాం. వైసీపీ ప్రభుత్వ దోపిడీపై ప్రజల్లో చర్చ జరగాలి. వైసీపీ తప్పిదాలను ప్రజల ముందు పెట్టి వారి అనుమతితోనే చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ఒకటికి మూడు సార్లు చెప్పా... ఈ సారి ఇక షాక్ ట్రీట్మెంటే

అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ఊరుకునేది లేదు. గంజాయి మత్తు, ఇష్టానుసారంగా నేరాలు, అత్యాచారాలు చేస్తే ఊరుకునేది లేదు. ఒకటికి మూడు సార్లు హెచ్చరించా... ఈ సారి అఘాయిత్యాలు జరిగితే ఏం జరుగుతుందో కఠినంగా వ్యవహరించి చూపిస్తా. ముచ్చుమర్రి, విజయనగరంలో జరిగిన ఘటనలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరం చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుండి పరిహారం అందిస్తాం. మైనర్లు కూడా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడుతున్నారంటే వ్యవస్థ ఏ విధంగా భ్రష్టు పట్టిందో అర్థమవుతోంది. చర్యల్లేక ఉన్మాదులు మాదిరిగా తయారయ్యారు. ఈ దుష్పరిణామాలకు గత ప్రభుత్వ అలసత్వమే కారణం. ముచ్చుమర్రి, విజయనగరం ఘటనలపై స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తాం. అసాంఘిక కార్యక్రమాలకు ఈ సారి షాక్ ట్రీట్మెంట్ ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.

---

# సీఎం చంద్రబాబుతో జేఎస్‌డబ్ల్యూ ఛైర్మన్ జిందాల్ భేటీ



అమరావతి: సీఎం చంద్రబాబుతో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ భేటీ అయ్యారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రితో సమావేశమైన జిందాల్ ఏపీలో పెట్టుబడులకు సంబంధించి చర్చలు జరిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ప్రతిపాదనలతో రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

---

# కువైట్‌లో తెలుగు కార్మికుడిని కాపాడిన ఇండియన్ ఎంబసీ

### - త్వరలోనే రాష్ట్రానికి తీసుకొస్తామన్న లోకేష్

అమరావతి: కువైట్‌లో కష్టాలు పడుతున్న శివ అనే కార్మికుడిని అక్కడి ఇండియన్ ఎంబసీ కాపాడింది. ప్రస్తుతం అతడు ఇండియన్ ఎంబసీలో సురక్షితంగా ఉన్నట్లు మంత్రి లోకేష్ ఎక్స్‌లో తెలిపారు. అతడిని త్వరలోనే రాష్ట్రానికి తీసుకొస్తామని లోకేష్ చెప్పారు. కువైట్‌లో కష్టాలపై అతడు ఎక్స్‌లో పెట్టిన వీడియోపై మంత్రి లోకేష్ స్పందించిన సంగతి తెలిసిందే. ఎవరైనా సాయం చేయకపోతే తనకు చావే దిక్కని ఆ వీడియోలో శివ వేడుకున్నాడు. వెంటనే ఆ విషయంపై దృష్టి పెట్టాలని టీడీపీ ఎన్నారై బృందానికి లోకేష్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో శివను త్వరలోనే ఏపీకి తీసుకొస్తామన్నారు.

అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతపర్తికి చెందిన శివ, శంకరమ్మ దంపతులు ఓ అద్దె ఇంటిలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. కూలీ పనులతో బతుకుతుంటారు. డబ్బు సంపాదించాలన్న ఆశతో ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లాలని శివ నిర్ణయించుకున్నాడు. అప్పులు చేసి, రాయచోటికి చెందిన ఏజెంట్ హైదర్ ద్వారా శివ నెల క్రితం కువైట్‌కు వెళ్లాడు. అక్కడి ఎడారిలో జన సంచారం లేని ప్రాంతంలో కోళ్లు, గొర్రెలు, పావురాలు, బాతుల్ని మేపే పనిలో అతడిని పెట్టారు. సంబంధిత యజమానులు నాలుగు రోజులైనా అక్కడికి రాకపోవడం... సరిపడా ఆహారం, నీటిని అందించక పోవడంతో బాధితుడు భయపడి పోయాడు. బాధ చెప్పుకుందామంటే కనుచూపు మేర జన సంచారం లేకపోవడంతో మానసికంగా



కుంగిపోయాడు. ఈ తరుణంలో తన భార్యకు, ఏజెంటుకు సమాచారం అందించాడు. అక్కడ పని చేయాల్సిందేనని ఏజెంట్ స్పష్టం చేశాడు. చేసేది లేక తన కష్టాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టాడు.

చైతన్యరథం

# గత ప్రభుత్వంలో పోలవరం విధ్వంసం

- ఐదేళ్లలో నీటిపారుదల శాఖ 20 ఏళ్లు వెనక్కి.
- సాగు, తాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- 2019లో టీడీపీ ప్రభుత్వం మారడమే ప్రాజెక్టుకు శాపం
- పోలవరంపై వరుస సమీక్షలు చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
- నీటిపారుదల రంగానికి కె.ఎల్.రావు సేవలు అనితర సాధ్యం
- కూటమి వచ్చాక ఆయన జయంతి వేడుకలు ఆనందంగా ఉంది
- ఇకపై ఏటా కె.ఎల్.రావు, కాటన్, మోక్షగుండం, శ్రీరామకృష్ణయ్య జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ(చైతన్యరథం): గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టు విధ్వం సానికి గురైందని, వారి నిర్లక్ష్యంతోనే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం విజయవాడలోని కె.ఎల్.రావు ఘాట్‌లో రాష్ట్ర జలవనరులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పద్మభూషణ్' కానూరి లక్ష్మణరావు 122వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కె.ఎల్.రావు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానాన్ని ప్రతిపాదించిన దార్శనికుడు, తెలుగుజాతి గర్వించదగిన ఇంజనీర్ కె.ఎల్.రావు అని, ఆయన జయంతి వేడుకలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. నీటిపారుదల రంగానికి విశేష సేవలు అందించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కె.ఎల్.రావు, శ్రీరామకృష్ణయ్య వంటి మహనీయుల జయంతి వేడుకలను 2014-2019 టీడీపీ పాలనలో ఎంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. నాగార్జున సాగర్ రూపశిల్పి, కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేసిన కె.ఎల్.రావు విగ్రహానికి కనీసం రంగు వేసిన పాపాన కూడా పోలేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో వారు చూపిన నిర్లక్ష్యంతోనే పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందన్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సాగు, తాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. సీఎం చంద్రబాబు తొలి పర్యటనగా పోలవరం వెళ్లారని, ప్రతి సోమవారం పోలవరంపై సమీక్షలు నిర్వహిస్తున్నారని ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## అపర భగీరథుడు కె.ఎల్.రావు

నీటిపారుదల రంగంలో దేశాన్ని కె.ఎల్.రావు తన దేశభక్తి, మేధాసంపత్తితో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దారని తెలిపారు. గ్రావిటీ డ్యాములు, ఆర్చి డ్యాములు, కాంక్రీట్ డ్యాములు, రాతి ఆనకట్టలు, విద్యుదుత్పాదక కేంద్రాలు,పులిచింతల వంటి ఎన్నో బహుళార్థక సాధక ప్రాజెక్టుల నిర్మాణాలు ఎటువంటి విదేశీ నిపుణుల సహకారం లేకుండా రూపొందాయంటే అది కె.ఎల్.రావు ఘనతే అని ప్రశంసించారు. చంబల్ లోయలోని ఆనకట్టలు, మహానది మీద హిరాకుడ్, గంగానది మీద ఫరక్కా బ్యారేజ్, తరచూ వరదలతో బీభత్సం సృష్టిస్తూ భారత దుఃఖనదిగా పేరుబడ్డ దామోదర నదిపై కోసీ బ్యారేజ్, తపతీ నది మీద ఉకై, కర్ణాటకలో సర్వాధి ప్రాజెక్ట్, మేఘాలయలో ఉనియం, కృష్ణా నది మీద శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆనకట్టల నిర్మాణాలకు ఆద్యుడు, అపర భగీరథుడు కె.ఎల్.రావు అని కొనియాడారు. అటువంటి మహనీయుని సేవలను గుర్తు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం లో నేడు 122వ జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కె.ఎల్.రావు కలల సాకారం దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, నదుల అనుసంధానానికి పెద్దపీట వేసేలా పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. పోలవరం ఏడు ముంపు మండలాలను ఏపీలో విలీనం చేసేందుకు ఎంతో శ్రమించారని..వాటి వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని గుర్తు చేశారు.

## పోలవరం సవాళ్లను పరిష్కరించుకుంటూ ముందుకువెళతాం

2014-19 ప్రభుత్వ కాలంలోనే పోలవరం పనులను 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారన్నారు. కానీ 2019లో ప్రభుత్వం మారడం పోలవరం ప్రాజెక్టుకు శాపం అయిందన్నారు. ఏజెన్సీలను మార్చడం, రద్దు చేయడం వంటి కార్యక్రమాలతో దాదాపు 13 నెలలు ప్రాజెక్టులో పనులు చేయకుండా ఖాళీగా ఉంచారన్నారు. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు కూడా గత ప్రభుత్వ విధ్వంసర, నష్టాల మీద రిపోర్టు కూడా ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తో నెలకొన్న సవాళ్లను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుం టూ ముందుకు వెళతామని వివరించారు. ఇకపై ప్రతి ఏటా సర్ ఆర్థర్ కాటన్,మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కె.ఎల్. రావు, శ్రీరామకృష్ణయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కె.ఎల్.రావు ఇంజనీర్‌గా మాత్ర మే కాకుండా దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని తపించారని ప్రశంసించారు. అనంతరం నీటిపారుదల శాఖ రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్లు ఆర్.సతీష్‌కుమార్, బి.ఎస్.ఎస్.శ్రీనివాస్‌యాదవ్, ఎం.వి.కృష్ణారావు, కె.వి.కృష్ణారావు, మారుతి ప్రసాద్‌లను మంత్రి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఇంజనీర్ చీఫ్ అడ్మిన్ కె.శ్రీనివాస్,హైడ్రాలజీ సీఈ కుమార్, మైనర్ సీఈ సాయిరామ్ ప్రసాద్, ఎస్ఈ టీ.జె.హెచ్. ప్రసాద్‌బాబు, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎస్.తిరుమల రావు, అపెక్స్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.గోపాలకృష్ణ పాల్గొన్నారు.



## జౌళి పరిశ్రమలకు బకాయిల విడుదలకు చర్యలు



- సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతా
- ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషిచేస్తా
- రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ భ్రష్టుపట్టించారు
- పరిశ్రమల ప్రతినిధులతో చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత

అమరావతి: జౌళి పరిశ్రమలకు గత ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు విడుదల చేయించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని టెక్స్ టైల్, స్పిన్నింగ్, జిన్నింగ్ పరిశ్రమల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో తమకు రావలసిన రూ.1400 కోట్లను వెంటనే విడుదల చేయించాలని కోరారు. గతంలో మాదిరి ప్రత్యేక జౌళి పాలసీ తీసుకురావాలని, లోకల్ లేబర్‌కు 75శాతం ఉపాధి కల్పన నిబంధన సడలించాలని, జీవో 21 రద్దు చేయాలని కోరారు. పత్తిపై దిగుమతి సుంకం తగ్గించాలని, తమ సంస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్‌ను తిరిగి తమ అవసరాలకు విని యోగించుకునేలా విధాన రూపకల్పన జరగాలని విన్నవించారు. వివిధ రాయితీలు కొన సాగిస్తూ కల్తీ పత్తిని అరికట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో మంత్రి సవితవారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత, జౌళి శాఖకు పునరుజ్జీవం పోయడానికి కట్టుబడి ఉన్నారన్నారు. నాసిరకం కాటన్ నివారణకు వివిధ శాఖలతో సమావేశం ఏర్పాటుచేస్తామని వివరించారు.

గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని, ముఖ్యమంత్రి ఈ పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, శాఖ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీకాంత్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసేలా సీఎం ఆదేశించారు
- గంజాయి, మద్యం మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు
- ముచ్చుమర్రి, విజయనగరం బాధిత కుటుంబాలకు పరిహారం
- హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత



అమరావతి: అత్యాచార నిందితులకు శిక్షలు కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత వివరించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అమలు, గంజాయి, చీప్ లిక్కర్ అరికట్టే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించిన అంశాలను విలేకరులకు వివరించారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి బాలిక ఘటనపై ఇప్పటికే ముగ్గురు మైనర్లను అరెస్టు చేశారని, రోజుకో మాట మార్చడంతో బాలిక మృతదేహం ఆచూకీ కూడా ఇంకా లభించలేదన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బలగాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని, గంజాయి, మద్యం మత్తులో అత్యాచారాలు చేసే నిందితులు ఎటువంటి వారైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్షలు కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో ఆరు నెలల పసికందుపై వరసకు తాతైన వ్యక్తి అత్యాచార యత్నం చేయడం దురదృష్టకర పరిణామమన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నానని, కేవలం మద్యం మత్తులో ఈ ఘటన జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. గంజాయి, మద్యానికి బానిసలై వావివరసలు మరచిపోతున్నారని, పోర్న్ సైట్లు కూడా మైనర్లను చెడుదోవ పట్టిస్తున్నాయన్నారు. పిల్లలకు సెల్‌ఫోన్లు ఇచ్చేముందు తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి, మద్యానికి బానిసైన వారికి డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఆడపిల్లలపై అత్యాచారం చేయాలనే ఆలోచన వచ్చిందంటే భయపడేలా శిక్షలు అమలు జరిపేందుకు చట్టాలు రూపొందిస్తామని తెలిపారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి అత్యాచార బాధితురాలి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం, విజయనగరం జిల్లా అత్యాచార బాధిత పసికందుకు రూ.5 లక్షలు ఫిక్సిడ్ డిపాజిట్ రూపంలో ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి మంజూరు చేశారని, త్వరలోనే బాధిత కుటుంబాలకు స్వయంగా అందజేస్తానని వివరించారు.

చైతన్యరథం

## విద్యార్థులుకు వైద్యసేవలపై మంత్రి సత్యకుమార్ ఆరా



అమరావతి: తిరుపతి జిల్లా నాయుడుపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థత గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అస్వస్థతలకు గురైన విద్యార్థులను నాయుడు పేట, గూడూరు ఆసుపత్రిలకు తరలించారు. దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. విద్యార్థులకు అందుతున్న వైద్యసేవలపై వైద్యాధికారులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు వారికి అందుతున్న వైద్య సేవల వివరాలు తెలియచేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్, జిల్లా వైద్యాధికారి శ్రీహరిలతో మాట్లాడి వివరాలు తెలుసుకుని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు వివరించారు

## కర్నూలు జిల్లా సుంకేశ్వరిలో అతిసారం

- బాలిక మృతి

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామంలో అతిసారం ప్రబలింది. మంత్రాలయం, ఆదోని ఆస్పత్రుల్లో 40 మంది బాధితులు చేరారు. వాంతులు, విరేచనాలతో జ్యోతి అనే నాలుగేళ్ల బాలిక మృతిచెందింది. దీనిపై మంత్రి టీజీ భరత్ స్పందించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వ్యాధి నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బందిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## కోడికత్తి శీను బెయిల్ రద్దు చేయలేం

- స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: కోడికత్తి శీనుకు హై కోర్టు ఇచ్చిన బెయి ల్‌ను రద్దు చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బెయిల్ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ)కి తెలిపింది. 2019 ఎన్నికలకు కొన్ని నెలల ముందు విశాఖ ఎయిర్ పోర్టు లో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై కోడికత్తితో దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాసరావు ఐదేళ్లకు పైగా జైల్లోనే మగ్గిపోయాడు. కేసు కనీసం విచారణకు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో కొంతకాలం క్రితం శీనుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిం ది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.దీనిపై సోమవారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. బెయిల్ రద్దు చేయలేమని స్పష్టం చేసింది.

## పరిటాల క్వారీ ప్రమాదంపై మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి

అమరావతి: ఎన్టీఆర్ జిల్లా పరిటాల క్వారీలో ప్రమాదం పట్ల కార్మిక మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముగ్గురు మృతి చెందిన ఈ ప్రమాదం జరిగిన తీరు గురించి కార్మిక మంత్రి సుభాష్ ఆరా తీశారు. క్వారీ పైనుంచి పెద్ద పెద్ద బండరాళ్లు పెద్ద మొత్తంలో జారి కింద డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులపై పడటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద, పెద్ద రాళ్ల కింద ముగ్గురు కార్మికులు చిక్కుకోగా, మరో ముగ్గురి ఆచూకీ తెలియ రాలేదు.సహాయక చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

## వైద్యులకు మంత్రి డోలా ఆదేశం



- కలుషిత ఆహార బాధితులకు ఆసుపత్రిలో పరామర్శ
- ఘటనపై జిల్లా జేసీతో విచారణ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- రాష్ట్రంలో ఎక్కడా ఇటువంటి ఘటనలు పునరావృతం కానీయం

గూడూరు: కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన తిరుపతి జిల్లా నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. గూడూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సోమవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని మంత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా జాయింట్ కలెక్టర్‌తో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మంత్రి నాయుడుపేటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి భోజనశాల, వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు,స్కూలు సిబ్బందితో మంత్రి మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలన్నారు. విద్యార్థులను కేర్ టేకర్స్ నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు.

విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి డోలా అన్నారు. మంత్రితో పాటు విద్యార్థులను పరామర్శించిన వారిలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు ఉన్నారు.

### 100 మంది విద్యార్థులకు అస్వస్థత

నాయుడుపేట: కలుషిత ఆహారం కారణంగా తిరుపతి జిల్లా నాయుడుపేటలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 50 మంది తీవ్ర, మరో 50మంది స్వల్ప అనారోగ్యం పాలయ్యారు.

రెండు రోజుల క్రితం వండిన ఆహార పదార్థాలు వడ్డించడంతోనే అస్వస్థతకు గురయ్యామని బాధిత విద్యార్థులు ఆరోపించారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారిలో తీవ్రంగా అనారోగ్యం పాలైన వారిని గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరికొందరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు. విద్యార్థులను స్థానిక తహసీల్దార్ కల్యాణి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.



# 27న సీఎస్‌ల జాతీయస్థాయి సమావేశం

- కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వెల్లడి





అమరావతి: ఈనెల 27న అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల(సీఎస్) 4వ జాతీయ సమావేశం, త్వరలోనే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 9వ సమావేశం నిర్వహిస్తామని కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీ నుండి ఆయన వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌబ మాట్లాడుతూ ఈ నెల 27న సీఎస్‌ల 4వ జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశాన్ని నిర్వహిస్తామని, ఈ సమావేశం ఎక్కడ, ఎన్ని రోజులు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని చెప్పారు. అలాగే నీతిఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాన్ని కూడా త్వరలో నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించి ఇప్పటి నుండి సన్నాహక ఏర్పాట్లను ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు. 2047నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశం(వికసిత్ భారత్)గా తీర్చిదిద్దాలన్న లక్ష్యాల్లో భాగంగా జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశం, అదే విధంగా నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాలు జాతీయస్థాయిలో ఎంతో కీలకమైనవని గౌబ పేర్కొన్నారు. కావున గత డిసెంబరులో జరిగిన 3వ జాతీయ సీఎస్‌ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే సమర్పించాలని అన్ని రాష్ట్రాల సీఎస్‌లను గౌబ ఆదేశించారు. అనంతరం ఈ రెండు సమావేశాలకు సంబంధించి పలు ప్రాధాన్య అంశాలు, తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ లతో చర్చించారు.

ఈవీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్, రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, ప్రణాళికాశాఖ ముఖ్యకార్యదర్శి పియూష్‌కుమార్, పర్యాటక, వైద్య ఆరోగ్య, పరిశ్రమలు-వాణిజ్యం-ఆహారశుద్ధి,ఉన్నత విద్య,సాంఘిక సంక్షేమశాఖల కార్యదర్శులు వి.వినయ్‌చంద్, మంజుల, డా.ఎన్.యువరాజ్, సౌరవ్‌గౌర్, కె.కన్నబాబు, ఎస్పీడీ శ్రీనివాస్, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్, సిహెచ్ హరికిరణ్, కృష్ణారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి మంత్రి డోలా

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి రానున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటారు.

## హెూం మంత్రి అనితని కలిసిన వేమిరెడ్డి దంపతులు

రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత గారిని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం సచివాలయంలోని హెూంమంత్రి ఛాంబర్ కు వచ్చిన వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# మగ్గానికి మహర్దశ!

[illegible]

# అందరికంటే ఘనుడు

# అబద్ధాల జగన్..!!

[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]



## మంత్రి నారాయణతో ఎస్పీ భేటీ

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరూ నారాయణను నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ కృష్ణకాంత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో... నారాయణన్ని ఎస్పీ కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతి భద్రతలపై మంత్రి నారాయణ ఎస్పీ చర్చించారు.

## ప్రగతి పథంలో రాష్ట్రం

### టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): మా ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలకు నమ్మకం వచ్చిందని, మేము చేసిన కార్యక్రమాలను గత వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానిచారు. ఇకపై అభివృద్ధికి ఎలాంటి అవరోధాలు ఉండవన్న ఆయన... అభివృద్ధిని కోరుకునే ప్రతిఒక్కరినీ టీడీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్వీర్యం చేసిందని ఆయన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చంద్రబాబు మానస పుత్రిక అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని టీడీపీ ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తుందన్నారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్‌లను నిర్వీర్యం చేసిన గత వైసీపీ ప్రభుత్వం త్వరలో అన్న క్యాంటీన్ లను పునరుద్ధరించబోతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించిందన్న ఆయన.. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మొదటి నెలలోనే అమలు చేస్తుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం నిరూపించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను భ్రష్టుపట్టించిన జగన్ రెడ్డి.... ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం ఒకవైపు వ్యవస్థలను గాడిలో పెట్టుతూనే మరోవైపు రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాజధాని లేని రాష్ట్రంగా చిన్నాభిన్నం చేశారని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో బాబుపై నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. అమరావతి రాజధానికి పూర్వ వైభవం రావడంతో రాజధాని కోసం భూములు అందించిన రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి యువతకు భరోసా కల్పించామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బడుగులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం పంచాయితీల నిధులను పక్కదారి మళ్లించి సర్పంచ్ లను డమ్మీగా చేసిన ఘనత జగన్ రెడ్డి దేనని ధారనాయక్ మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి రాకతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధానికి చెబుతా

## - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



మంగళగిరి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధాని నరేంద్ర మోదీకి చెబుతానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం.. ఇంట్లో ఆడవాళ్లని కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం.. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరుచూశాం.. సుదీర్ఘ అనుభవం ఉన్న, అప్పటికి మూడు సార్లు సీఎంగా పని చేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని పవన్ అన్నారు.

నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలి. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైసీపీ వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు.కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైసీపీ చేసిన తప్పులు మనం చేయకూడదు. అలాగని వాళ్ల చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయని పవన్ స్పష్టం చేశారు.

### స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా

జనసేన తరపున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు.పోటీ చేసిన చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటా. జనసైనికులు, వీర మహిళలు నా వైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. ప్రస్తుతం పంచాయతీల్లో బ్లీచింగ్ కు కూడా డబ్బులు లేవు. ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతానని పవన్ తెలిపారు.

## శ్రీరాం ప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తాం



- నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటాం
- శ్రీరాం ప్రసాద్ కుటుంబానికి హెూం మంత్రి అనిత హామీ
- బాధిత కుటుంబాన్ని హెూంమంత్రి వద్దకు తీసుకెళ్లిన దూండి రాకేశ్

అమరావతి(చైతన్యరథం): విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో ఇటీవల హత్యకు గురైన శ్రీరాం ప్రసాద్ కుటుంబాన్ని తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్ హెూంమంత్రి అనిత వంగలపూడి దగ్గరకు తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరాం ప్రసాద్ భార్య తన భర్త హత్య కేసులో నిందితులుగా ఉన్న నలుగురిలో కేవలం ఒక్కరిని మాత్రమే అరెస్ట్‌చేశారు అని పేర్కొన్నారు. నిందితుల్లో మిగతా ముగ్గురు నుంచి తమకు ప్రాణహాని ఉందని శ్రీంరాంప్రసాద్ భార్య హెూంమంత్రి అనిత దృష్టికి తీసుకుని వచ్చారు. అంతేగాకుండా తనకు తన కుమార్తెలకు నిందితుల నుంచి రోజూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని తెలిపారు. దీనిపై హెూంమంత్రి అనిత స్పందిస్తూ... నిందితులకు తక్షణమే శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుం బానికి ఆర్థికంగా కూడా అండగా ఉంటా మని చెప్పారు. ప్రభుత్వం నుంచి చేయ గల సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబంతో పాటు హెూంమంత్రిని కలి సిన వారిలో కారంశెట్టి రాధ,గురునాథం ఉన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో తనను కలిసిన కక్షిదారుల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలు పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు.

### గన్నవరంలో ప్రతిష్టాత్మకంగా

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన జనం
- ప్రజల సమస్యలను నేరుగా పర్యవేక్షిస్తున్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక మళ్లీ ప్రారంభమైంది.గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని యస్.ఎమ్ కన్వెన్షన్ హాల్ లో ఈకార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో కలసి ప్రారంభించారు. మరింత జవాబుదారీ తనంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని యార్లగడ్డ వెంకట్రావు అధికాలుకు సూచించారు. ఫిర్యాదులు పదేపదే పునరావృతం కాకుండా ప్రణాళికాతో పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలను, ఫిర్యాదులను సమర్పిస్తున్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పర్యవేక్షణలో కృష్ణాజిల్లా కలెక్టర్? డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం గన్నవరంలో ప్రారంభం కాగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ప్రారంభమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికకు గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాలకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై తమ వినతులను శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు, కలెక్టర్‌కు డి.కె.బాలాజీకు నేరుగా సమర్పించారు. వ్యక్తిగత సమస్యలతోపాటు సామాజిక సమస్యలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(PGRS) కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, గన్నవరం నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాధితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా జవాబుదారి పద్ధతితో పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్‌కు నోచుకోని అనేక మంది ప్రజలు, దివ్యాంగులు ఫిర్యాదులు చేశారని వాటన్నింటిని సహృదయంతో స్వీకరించి పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులమతాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ యత్నం

### ఆందోళన వ్యక్తం చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్

అమరావతి (చైతన్యరథం): గత పది సంవత్సరాల నుంచి బ్రాహ్మణ జాతిపై కక్షపూరితంగా కించపరుస్తూ అవమానిస్తూ కొంతమంది ఇరు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని విదేశీ సంస్థల కింద పనిచేస్తూ బ్రాహ్మణ జాతిని సనాతన ధర్మాన్ని మంటగలిపే ప్రక్రియ వైసీపీ అధిష్టానం ఆధ్వర్యంలో చేపట్టారని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ మండిపడ్డారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కంచె ఐలయ్య హైదరాబాద్, భైరి నరేష్ తెలంగాణల, కత్తి పద్మారావు, పొన్నూరు పైలా దాస్ పార్వతీపురం, రామదేవర దాస్ చిత్తూరు, లాంటి వాళ్ళు బ్రాహ్మణ సనాతన ధర్మ వ్యతిరేకులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ సభ్య సమాజంలో అల్లకల్లోలం సృష్టిస్తూ సమాజంలో అల్లర్లకు పాల్పడుతున్నారని అన్నారు. వీరి వెనుక ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, వైసీపీతో పాటు కొన్ని వైష్ణవ పీఠాదిపతులు, విదేశీ సంస్థలు ఉండి బ్రాహ్మణ సమాజాన్ని, స్మార్త ఆగమాన్ని కించపరుస్తూ దేవీ, దేవతలను దూషిస్తూ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కంచ ఐలయ్య, కత్తి పద్మారావు వెనుక కమ్యూనిస్టు పార్టీ నేతలు, విదేశీ క్రిస్టియన్,ముస్లిం సంస్థలు బ్రాహ్మణ జాతి నిర్మూలనే ధ్యేయంగా వారికి జీతాలు ఇచ్చి పోషించాయని ఇప్పుడు వైష్ణవ పెట్టుడు పీఠాలు, వాటి పీఠాధిపతులు కలసి పైలాదాస్, రామ దేవరదాస్ తదితర వ్యక్తులను ఎంచుకొని బ్రాహ్మణ జాతిపై, సనాతన ధర్మాలపై సోషల్ మీడియాలలో విషం కక్కిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రిస్టియన్, ముస్లిం, హిందూ సమాజం మధ్య విభేదాలు సృష్టించేందుకు విదేశీ ఆర్థిక సంబంధాలతో పని చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఇటువంటి వారిపైన తక్షణమే చర్యలు తీసుకుని సమాజంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుడా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణ సమాజం మిగిలిన వర్గాలను కలుపుకొని దీని పైన ఎక్కడికక్కడ ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని, చట్టపరంగా పోలీసు కేసులు నమోదు చేయించాలని, బ్రాహ్మణ సమాజం సభ్య సమాజంతో కలిసి సమిష్టిగా ఉద్యమాలు చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, ఎండపల్లి శబరి, వంగవీటి చైతన్య, చిలుమూరు ఫణి, వద్దమాను ప్రసాదు తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## సింగపూర్ తెలుగుదేశం ఫోరం ఆధ్వర్యంలో

# ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్యేలు గోరంట్ల, ధూళిపాళ్ల, కొలికపూడి



సింగపూర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు హాజరయ్యారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ సామాజిక రాజకీయ ఆర్థిక సంస్కరణలకి నాంది పలికిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని చెబుతూ ఆయనతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. పేదకి కూడు, నీడ, గుడ్డ అందించి, దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు.

బడుగు బలహీన వర్గాలకి రాజకీయాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కొలికపూడి శ్రీనివాసరావు కొనియాడారు,అందరూ చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి 800మంది పైగా ఎన్టీఆర్ అభిమానులు హాజరై విజయవంతం చేశారు.







# ఇసుక అక్రమాల కేసు విచారణ

### సుప్రీంకోర్టులో ఆగస్ట్ 2కు వాయిదా

- గత నివేదికపై అనుమానాలున్నాయి
- ఇసుక అక్రమ తవ్వకాలపై సమగ్ర నివేదిక ఇస్తాం
- సమయం కోరిన ఏపీ ప్రభుత్వం



న్యూఢిల్లీ:ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమా నాలున్నాయని సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తాజాగా నివేదిక సమర్పించేందుకు గడువు కోరింది.దీంతో ఈ వ్యవహారంపై విచారణను సుప్రీం కోర్టు ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసింది. గత ప్రభుత్వహయాంలో ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి దండా నాగేంద్రకుమార్ వేసిన పిటిషన్ పై సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరపగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ తెలిపారు. గత అధికారులు ఇచ్చిన నివేదికలపై అను మానాలున్నాయన్నారు. ఇసుక తవ్వకాల్లో ఉల్లంఘనలు జరగలేదని అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా కథనాలు వచ్చాయన్నారు. అందువల్ల రెండింటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం సమయం కోరుతోందన్నారు.

కాగా ఏపీలో 7జిల్లాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేసామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉందని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. మరో ఆరు జిల్లాల్లో సర్వే పూర్తి చేసేందుకు ఆరు వారాల సమయం ఇవ్వాలని కోరారు. ఏపీలో ఇసుక అక్రమతవ్వకాలపై కేంద్ర పర్యావరణశాఖ మధ్యంతర నివేదిక మాత్రమే కోర్టుకు సమర్పించింది. ఇసుక అక్రమాలపై పూర్తిస్థాయి నివేదిక ఇచ్చేందుకు కేంద్ర పర్యావరణ శాఖ న్యాయవాది సమయం కోరారు.ఈక్రమంలో ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణను సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసే అవకాశం ఉంది. విభజన సమస్యలు పరిష్కరించాలని అమిత్ షాను చంద్రబాబు కోరనున్నారు. ఇతర రాజకీయ అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది.

# రామకృష్ణ కుటుంబ సభ్యులకు కొల్లు పరామర్శ

### భౌతిక కాయానికి ఘనంగా నివాళి



అమరావతి(చైతన్యరథం): టీడీపీ గెలుపు కోసం అలుపెరుగక శ్రమించిన అన్నే రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం గొల్లపూడిలోని నివాసానికి వెళ్లి రామకృష్ణ భౌతిక కాయంపై పూలమాల వేసి కొల్లు నివాళులు అర్పించారు. టీడీపీ పోల్ మేనేజ్మెంట్ విభాగంలో రామకృష్ణ అందించిన సేవల్ని కొనియాడారు.నిత్యం పార్టీ కోసం తపించే రామకృష్ణ లాంటి వ్యక్తి దూరం కావడం అత్యంత బాధాకరం అన్నారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించిన రామకృష్ణ గెలుపు ఫలాలు ఆస్వాదించకుండా వెళ్లిపోవడం బాధగా ఉందన్నారు. రామకృష్ణ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రామకృష్ణ పవిత్ర ఆత్మకి భగవంతుడు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# అన్నే రామకృష్ణకు టీడీపీ నేతల ఘన నివాళి



అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్నే రామకృష్ణ మృతికి మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘన నివాళులు అర్పించారు. రామకృష్ణ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. తెలుగుదేశం పార్టీలో కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ విభాగంలో రామకృష్ణ ఎంతో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఓటర్ వెరిఫికేషన్‌లో మంచి అనుభవం ఉన్న రామకృష్ణను అందరూ ఓటర్ రామకృష్ణగా పిలిచేవారన్నారు. ఓటర్ రామకృష్ణగా టీడీపీ అధినేత చంద్రబాబు సైతం ఆయన సేవలను కొనియాడారన్నారు. నిత్యం పార్టీ కోసం తపించే రామకృష్ణ.. గెలుపు ఫలాలు ఆస్వాదించకుండా వెళ్లిపోవడం బాధగా ఉందన్నారు. రామకృష్ణ పవిత్ర ఆత్మకి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. రామకృష్ణకు నివాళి అర్పించే కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఐఏఎస్ కృష్ణయ్య, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తెలపోలు సూర్య(ఎన్ఆర్ఐ), చప్పిడి రాజశేఖర్, పార్టీ నేతలు ఏవీ రమణ, పర్చూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, వీరయ్య, పార్టీ కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల శాఖలో పురోగతిపై సమీక్ష

### పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి: బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సీఈవో ఆదర్శ రాజేంద్రన్, వివిధ విభాగాల అధిప తులు హాజరయ్యారు. ఆ శాఖలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు,వాటి పురోగతిపై వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. శాఖాపరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలను అధికారులు వివరించారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్, క్రెడిట్ గ్యారం టీ పథకం, ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్స్,పీఎం విశ్వకర్మ, ఎంఎస్ఎంఈ పార్కుల పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేది కలు అందించాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సమీక్షలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుదర్శనబాబు, ఎంఎస్ఎమ్ఈ డెవలప్ మెంట్ కార్పొ రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎం.శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



చైతన్యరథం

# వైసీపీ అయిదేళ్ల పాపాలే నీటి సరఫరాలో శాపాలయ్యాయి

- 15 రోజుల్లో చిలకలూరిపేట ప్రజలకు ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా తాగునీరు
- ఎన్టీఆర్ సుజల పథకం, పాతచెరువు, కొత్తచెరువు పరిశీలించిన ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** రాష్ట్రంలో గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలే తాగునీటి సరఫరా విషయంలో శాపాలై ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయని మాజీమంత్రి, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన తాగునీటి ప్రాజెక్టులను పడకేయించడం, కనీసం నీటి నాణ్యత పరీక్షల్ని పట్టించుకోకపోవడం వల్లనే ఇప్పుడు సమస్యలు ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. చిలకలూరిపేట పట్టణం ఎన్టీఆర్ సుజల పథకం, పట్టణానికి తాగునీరు అందించే పాత చెరువు, కొత్త చెరువును సోమవారం ఆయన పరిశీలించారు. చెరువుల్లో జలాలు రోజురోజుకు తగ్గుముఖం పడుతుండడం, ఉన్న అరా కొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉండడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు 23 రోజుల లోపు అవసరాలకే సరిపోతాయని, అంతలోపు ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషించాలన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని వైసీపీ నిర్వీర్యం చేయడం వల్లనే ఇలాంటి దుస్థితి దాపురించిందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలో 25 అవుట్‌లెట్ పాయింట్లు పెట్టి పట్టణంలో పేదలకు రూ.2కే 20 లీటర్ల సురక్షిత నీటిని సరఫరా చేసే ప్లాంట్‌ను ఐదేళ్లుగా పాడుబెట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే పనిచేయడం కూడా మొదలు పెట్టిన ప్లాంట్‌ను మూలన పడేయడం దారుణం కాదా అని ప్రశ్నించారు. ఆ ప్లాం ట్ దుస్థితి చూడలేక మధ్యలో రూ.20 లక్షలు పెట్టి మరమ్మతులు చేయించి వాడుకలోకి తెస్తామన్నాఅడ్డుకున్నారని మండిపడ్డారు. అడ్డుకోవడమే కాక పోలీసుల దౌర్జన్యంతో పాటు తమ పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, ఆ కేసు ఇప్పటికీ ఉందన్నారు. నరసరావుపేట వెళ్లి బెయిల్ తెచ్చుకోవాల్సిన దుస్థితి ఆనాడు సృష్టించారన్నారు. అన్ని దుర్మార్గాలకు అవినీతి మంత్రి ఒడిగట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు, వైఫల్యం కారణంగా చిలకలూరిపేట ప్రజలకు మరో 45 రోజులు నీటి కష్టాలు తప్పవని.. ఉన్నంతలో మెరుగైన నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్లాంట్‌కు రూ.15 లక్షలతో మరమ్మతులు చేయించి 15 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని రూ.2కే 20 లీటర్ల సురక్షితమైన మంచినీటిని అందిస్తామన్నారు ప్రత్తి పాటి. చెరువు నీటి విషయమై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడామన్నారు. సాగర్ కుడికాల్వ ద్వారా 5 టీఎంసీలు విడుదల చేసి ముందు తాగునీటికి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. చిలకలూరిపేట, వినుకొండతోపాటు నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సరఫరా చేయాలని కోరామన్నారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమృత్ పథకాన్ని పూర్తిచేస్తే చిలకలూరిపేటకు శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. నాటి అవినీతిమంత్రి విడదల రజ నీకి 6నెలల ముందు చెరువుకు నీళ్లు పెట్టడం కూడా చేతకాలేదన్నారు. నాటి అశ్రద్ధ, అలసత్వం కారణంగానే స్థానికులకు మంచినీళ్లు లేవు, పారిశుద్ధ్యం, చివరకు వీధిదీపాలు కూడా లేకుండా పోయాయన్నారు. మంత్రిగా ఉండి ఇంత ఘోరంగా వైఫల్యం చెందినటువంటి అసమర్థపు అవినీతి మంత్రి అని ఎద్దేవా చేశారు. పారిపోయిన వారి గురించి మాట్లాడటం కూడా వృథా అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగానే చంద్రబాబు మొదటి నెల రోజుల పాలన సూపర్ హిట్ అన్న ప్రత్తిపాటి మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో దానికి అనుగుణంగా అమలు చేస్తారన్నారు. ప్రతిపక్షాలు చెప్పినట్లు చెప్పిన మాటకు భిన్నంగా ఉండే అవకాశం లేదన్నారు. దశలవారీగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకుంటారని తెలిపారు. 11 స్థానాలకు పరిమితమైన వారిని శాశ్వతంగా కనుమరుగయ్యే విధంగా ఇచ్చిన మాట మీద నిలబడి అమలు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందన్నారు.

# నగరంలో అభివృద్ధి చర్యలపై అధికారులు దృష్టి సారించాలి

- పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గళ్ళా మాధవి



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి, తాను అనేక డివిజన్‌లలో పర్యటించి ప్రజాసమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆశించిన ఫలితాలు రావటం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని పశ్చిమ, తూర్పు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు కలిశారు. కలెక్టర్ నాగలక్ష్మి దృష్టికి నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకెళ్లారు. నియోజకవర్గములో రోడ్లు, డ్రైన్లు మరియు కల్వర్టు మరమ్మత్తుల సమస్య ఉన్నదని ప్రధానంగా పీకలవాగుకు మీద కల్వర్టులు దెబ్బతిని ప్రమాదకరంగా తయారయ్యాని, గతంలో ఈ పీకల వాగులో పడి ఓ బాలుడు కూడా కొట్టుకొని పోయాడని వెంటనే పీకలవాగు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల ప్యాచ్ వర్క్ లు చేపట్టాలని కోరారు. నగరంలో చెత్త తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, నగరంలో కుక్కల బెడద అధికంగా ఉన్న కారణంగా, వెంటనే కుక్కల బెదదను అరికట్టాలని, వీటన్నటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా : గళ్ళా మాధవి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రజలు వివిధ సమస్యలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలుస్తున్నారు. వీటి పరిష్కారానికి ఖచ్చితముగా కృషి చేసి వారికి అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజల నుండి ఆమె వినతులు స్వీకరించారు .ఈ సందర్భముగా ప్రజలు నుండి వినతులు స్వీకరించి, కొన్నిటికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడే పరిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ,గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్రంలో ఉన్న వెటర్నరీ పోస్టుల భర్తీ చేయాలని కోరగా... సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. సయ్యద్ కాషిఫా అనే బాలిక శాశ్వత అంగవైకల్యంతో బాధపడుతూ, మంచానికే పరిమితం అయ్యిందని తమకు కుమార్తెకు పెన్షన్ ను ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే పెన్షన్ మంజూరుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.



గూడూరు ప్రాంతీయ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న నాయుడుపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలురను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జిల్లా స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరు పేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ లతో కలిసి పరామర్శించారు.

# శాఖల సమన్వయంతో అభివృద్ధి... సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- స్పష్టం చేసిన వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం (చైతన్యరథం):** శాఖల సమన్వయంతో అభివృద్ధి... సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక, పాడిపరిశ్రామిభివృద్ధి, మత్స్యశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వంలో శాఖల సమన్వయంతో అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు, పశు పోషణ ప్రోత్సాహానికి నూరు శాతం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానం

కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానమని, మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తనను కలిసేందుకు వచ్చే వారు శాలువాలు, పూలదండలు, పుష్పగుచ్ఛాలు వంటివి తీసుకురావద్దని సూచించారు.

# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

- నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలి - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. సోమవారం నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో "ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వండి భావితరాలకు నీరు అందించండి" అను నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు నందిగామ పట్టణంలో ఇంకుడు గుంతలను ఉద్యమస్ఫూర్తితో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్స్, కార్యాలయాలు, పరిశ్రమ ఆవరణలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. లేని పక్షంలో తదనుగుణంగా శాఖపరమైన చర్యలుంటాయని సూచించారు. సొంత ఇల్లు ఉన్నప్పటికీ కేవలం కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరియు స్నానం చేయడం కోసం ఇతర ప్రాంతాల్లో అద్దెకి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇటువంటి పరిస్తితులలో ఇంకుడు గుంత ఇంట్లో ఉండవలసిన అవసరం ఎంతో ఉందని, దీనికి అయ్యే ఖర్చు చాలా తక్కువని, నో వాటర్ నో ఫ్యూచర్ వాటర్ లేకుండా మనిషి గంట కూడా గడపలేడని, మన కోసం మన పిల్లల కోసం వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఎన్టీఆర్ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ అన్నారు. అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముద్రించిన పదివేల కరపత్రాలను అందరికీ అందజేసారు. ప్రతి ఇంటికీ వీటిని సిబ్బందితో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హేమామాలినీ, ఎఈ శ్రీనివాస్, కాకతీయ అపోలో సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ఆసరా ఫౌండేషన్ అధినేత వాసిరెడ్డి వంశీ, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు 95 శాతం పనులన్నీ పూర్తి

- భక్తుల సౌకర్యార్థం అన్నీ వసతులు కల్పన
- కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేదే... రొట్టెలపండుగ
- నెల్లూరు కలెక్టరేట్‌లో రొట్టెలపండుగ నిర్వహణపై మంత్రి నారాయణ సమీక్ష
- వసతుల కల్పనపై అన్నీ శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చ
- టీడీపీ ప్రభుత్వహయాంలోనే బారాషహీద్ దర్గా అభివృద్ధి
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు కలెక్టరేట్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ... రొట్టెల పండుగ నిర్వహణపై కలెక్టర్ ఆనంద్‌తో పాటు అన్నీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా పేరొం దిన నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఈ నెల 17వ తేదీ నుంచి వారం రోజుల పాటు నిర్వహించే రొట్టెలపండుగ ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణలో రొట్టెలపండుగను విజయ వంతం చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లా డుతూ.. భక్తిశ్రద్ధలతో నిండుకున్న నెల్లూరు లోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ గురించి ప్రపంచవ్యాప్తంగా అందరికి సుపరిచితమేనన్నారు. 17వ తేదీ నుంచి సుమారు వారం రోజులపాటు రొట్టెల పండుగ కనీవినీ ఎగురని రీతిలో నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ పండుగను దాదాపుగా 20లక్షల మంది కి పైబడి బారాషహీద్ దర్గా సందర్శనకు విచ్చేస్తారని చెప్పారు. కులమతాలకతీతం గా అందరు విచ్చేసి స్వర్ణాల చెరువులో కోరిన కోర్కెలు తీరేందుకు రొట్టెలు పట్టుకోవడం... తర్వాత సంవత్సరంలో వచ్చి కోరిన కోర్కె తీరిన అనంతరం మళ్లీ రొట్టెలు వదలడం గత 400 సంవత్సరా లకు పైబడి నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతుందన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతుందంటే అది వారి నమ్మ కమని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. 2014 ఏడాదికి ముందు అధ్వా నంగా ఉన్న స్థితిలో నుండి అప్పుడు మేయ ర్‌గా ఉన్న అబ్దుల్ అజీజ్ చొరవతో బారా షహీద్ దర్గాను ఎంతో డెవలప్‌మెంట్ చేసి నట్లు చెప్పారు. దర్గాలో శాశ్వితంగా మరు గుదొడ్ల ఏర్పాట్లు, వసతుల కల్పన ఆ సమ యంలోనే చేపట్టామన్నారు. దీంతో రొట్టెల పండుగ సమయంలో భక్తుల సంఖ్య అనూ హ్యం పెరుగుతూ వస్తుందని నారాయణ తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఆదేశా ల మేరకు బారాషహీద్ దర్గాలో రొట్టెల పం డుగ నిర్వహణపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. వచ్చే భక్తుల కు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సం పూర్ణ చర్యలు తీసుకుంటున్నామని, ఎప్ప టికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మరుగు దొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, ఎలక్ట్రసిటీ, ఫైర్ అధికారుల పర్యవేక్షణ, దివ్యాంగుల సౌల భ్యంగా ఏర్పాట్లు, స్వచ్ఛంధసంస్థల వారు భోజనాలు ఏర్పాటు చేస్తే వారికి వసతుల కల్పన,తదితర అంశాలపై కలెక్టర్‌తో పాటు అన్నీ శాఖల అధికారులతో మాట్లాడినట్లు మంత్రి నారాయణ తెలియజేశారు. బారా షహీద్ దర్గాలో రొట్టెల పండుగకు సంబం ధించి 95శాతం మేర పనులన్నీ పూర్తయ్యా యని, మిగిలిన 5 శాతం కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రొట్టెలపండుగ నిర్వహణపై మంత్రి నారాయణ... అన్నీ శాఖల అధికారులతో సమీక్షించారని తెలిపారు. వచ్చే భక్తులకు అన్నీ వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకెళుతున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు సురక్షితంగా వచ్చి... క్షేమంగా ఇంటికి చేరాలని ఆకాంక్షిస్తు న్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, అన్నీ శాఖల అధికారులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్

- ఉండవల్లిలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా ప్రభుత్వానికి అందజేత
- ఉపేంద్రతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరపున అంబు లెన్స్‌ను అందజేశారు. పర్వతనేని ఫౌండేషన్ - లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అంబులెన్స్‌ను ప్రభుత్వానికి అందజేశారు. దివంగత టీడీపీ నేత కేంద్రమాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా పర్వతనేని ఫౌండేషన్ నుండి ఆయన తనయుడు పి.వివేక్ ఆనంద్ అంబులెన్స్ ను అందించారు. క్రిటికల్ కేర్ వైద్యంలో ఈ అంబులెన్స్ కీలకంగా పని చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్ సెక్రటరీ, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుమారుడు వివేక్ ఆనంద్ ను సీఎం చంద్రబాబు అభినందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసిన పర్వతనేని ఉపేంద్రతో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లుగాంగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేసీ దివాకర్‌రెడ్డికి ప్రజాప్రతినిధుల కోర్టులో ఊరట

- అనంతపురం పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేసిన విజయవాడ ప్రజాప్రతినిధుల న్యాయస్థానం



విజయవాడ (చైతన్యరథం): విధి నిర్వహణలో ఉన్న తమను టీడీపీ మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి దూషించారంటూ 2019 డిసెంబర్‌లో అనంతపురం పోలీ సులు నమోదు చేసిన కేసులో జేసీ దివాకర్‌రెడ్డికి సోమవారం ఊరట లభించింది. ఈ మేరకు విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పును వెలువ రించింది. ఈ కేసులో మొత్తం 11 మంది సాక్ష్యులను జేసీ దివాకర్‌రెడ్డి తరపు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ క్రాస్ ఎగ్జామినేషన్ చేసి కోర్టులో వాదనలు వినిపించారు. పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులు, సెక్షన్లు ఈ కేసులో వర్తించవని, ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసులో సరైన సాక్ష్యాధారాలు లేవని న్యాయస్థానం జేసీ దివాకార్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును కొట్టివేసింది. తనపై పెట్టిన కేసును కోర్టు కొట్టివేయడంతో జేసీ దివాకర‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన వారికి జేసీ కృతజ్ఞతలు తెలియజేశారు. "తాము అధికరంలోకి వస్తే తమ బూట్లు నాకే పోలీసులను తెచ్చుకుంటామని, మా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులపై తాముకూడా చీప్ లిక్కర్, సారాయి కేసులు పెడతామని జేసీ హెచ్చిరించినారు. సదరు విషయము అన్ని దినపత్రికలలో మరియు ప్రసారమాధ్యమాలలో వైరల్ అయినది." అంటూ 2019లో జేసీ దివాకర రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## దేశం గర్వపడే ఇంజనీర్ కానూరి లక్ష్మణరావు



- డాక్టర్ కె ఎల్ రావు సేవలు చిరస్మరణీయం
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

గొల్లపూడి (చైతన్యరథం): డాక్టర్ కే ఎల్ రావు జయంతిని పురస్కరించుకుని సోమ వారం ఆయన గొల్లపూడి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ డాక్టర్ కే ఎల్ రావు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువురానివని ఆయన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గంగా-కావేరి నదుల అను సంధానం చేయాలని డాక్టర్ కె.ఎల్.రావు కలలు కన్నారని కృష్ణా-గోదావరి నదుల అనుసంధానంతో నారా చంద్రబాబు నాయుడు ఆయన కలను నిజం చేశార న్నారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఆ మహానుభావుడి గురించి చెప్తారని అన్నారు. కాలువల్లో బ్రిటిష్ ఇంజనీర్లు పనిచేస్తుంటే ఇంజనీర్లకు ఇచ్చే గౌరవాన్ని చూసి చిన్న వయసులో కానూరు లక్ష్మణరావు ఆ గౌరవప్రదమైన వృత్తిలోకి వెళ్లాలని కష్టపడి చదువుకొని స్ట్రక్చరల్ ఇంజనీరుగా, ఎన్నో సివిల్ ఇంజనీ రింగ్ లో అద్భుతమైన కట్టడాలు మానవ శక్తితో నిర్మాణం చేశారు. నందికొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు 22 లక్షల ఎకరాల మెట్ట రైతాంగాన్ని, కృష్ణా డెల్టా 13 లక్షల ఎకరాల రైతాంగాన్ని బతి కించింది అన్నా రు. ఆయన పేరు మీద పులి చింతల ప్రాజెక్టు నిర్మాణం జరి గిందన్నారు. శ్రీశై లం పవర్ ప్రాజెక్టు కూడా సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ గా ఎన్నో కీలకమైన పదవులు భారత రాష్ట్రపతి దగ్గర మూడుసార్లు అవార్డు తీసుకున్న గొప్ప వ్యక్తి కేఎల్ రావు అని అన్నారు. మూడుసార్లు పార్లమెంటు సభ్యుడిగా ఈ ప్రాంతంలో ఏ లిఫ్ట్ ఇరిగేషన్ వచ్చిన జగ్గయ్యపేట నందిగామ మైలవరం ప్రాంతాల్లో ఎన్నో స్కీములు, విజయవాడ సొరంగం గాంధీ హిల్స్ పై రహదారి వేసిన ఇలా ఎన్నో కార్యక్ర మాలో ఆయన సేవలు ఉన్నాయి. దేశంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మా ణంలో ఆయన పాత్ర ఉంది. 2014-19 తెలుగుదేశం ప్రభు త్వ హయాంలో ఆయన పుట్టినరోజును రాష్ట్ర ప్రభుత్వ పండగగా జరి పి చంద్రబాబు నాయుడు భావితరాల ఇంజనీర్లకు స్ఫూర్తిగా ఉండే విధంగా నిర్వహించారు. ఆయన అడుగుజాడల్లో అందరూ ముందుకు వెళ్లాలని కోరుకుంటూ ఆయన సేవలను స్మరించు కుందామన్నారు.

## కరకట్ట వాసులకు డ్రైనేజీ సమస్య నుంచి విముక్తి కల్పిస్తాం

– 16వ డివిజన్లో అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): కృష్ణానది వెంబడి కరకట్ట ప్రాంతంలో ప్రధాన సమస్య అయిన డ్రైనేజీ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపి ఆ సమస్య నుంచి ఈ ప్రాంత వాసులకు విముక్తి కల్పించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం ఉదయం 16వ డివిజన్ రామలింగేశ్వర నగర్ స్క్రూబ్రిడ్జి కె బిల్డింగ్ ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించి, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా పరిశీలించారు. కళానగర్ నుంచి భూపేష్ నగర్ గుప్తా నగర్ వరకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కృష్ణలంకలో ప్రధాన సమస్య డ్రైనేజీ సమస్య అని చెప్పారు. డ్రైనేజీ సమస్యలతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డు నిర్మాణం చేసి దాని క్రింద డ్రైనేజీ నిర్మాణం చేయడం వల్ల సమస్యకు శాశ్విత పరిష్కారం లభిస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం, ఎవ్వరికి ఇబ్బంది లేని విధంగా ఈ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఈ ప్రాంతంలో పర్యటించామని చెప్పారు. ఈ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలి ప్లాన్ ఏమిటీ అనే అంశాలపై అధికారు లతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. వచ్చే వారంలో మున్సిప ల్ శాఖా మంత్రి పి.నారాయణతో ఈ అంశంపై చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. కృష్ణలంక వాసులకు డ్రైనేజీ సమస్య నుంచి విముక్తి కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. ముందుగా తాత్కలికంగా ఈ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. పార్టీ డివిజన్ అధ్యక్షులు రత్నం రమేష్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ అధికారులతో కలిసి ఈ డివిజన్లోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రయత్నించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఈ డివిజన్లో డ్రైనేజీ సమస్య గురించి చెప్పినా పట్టించుకోలేదన్నారు. దుర్గంధ పూరిత వాతావారణంలోనే తాము జీవనం సాగిస్తున్నామన్నారు. గంజాయి బ్యాచ్లో ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దృష్టికి తీసుకువెళ్ళిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులను పరుగులు పెట్టించి సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృషి చేస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, సి.ఇ ప్రభాకర్, సిసి. సామ్రాజ్యం, చందు శివరామకృష్ణ, బుజ్జి, యద్దాల బాబూరావు, తాడిబోయిన వేణుగోపాల్, నరహరిశెట్టి వెంకటేశ్వరరావు, తురక పోతురాజు, నూతి రామారావు, సంకుల ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.